01ATP06F_01ATP06F.qxd 06-08-2024 PM 10:39 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి


తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 07 ఆగష్టు 2024 పేజీలు : 04


# రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో సమావేశమైన అనంతపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలు





ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో జిల్లా కలెక్టర్, ఎస్పీలు

**అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి**

అమరావతి రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్‌లతో అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ సమావేశమయ్యారు.

# జిల్లా పరిస్థితులపై కలెక్టర్, ఎస్‌పిలతో సమీక్షించిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు





జిల్లా కలెక్టర్,ఎస్‌పిలకు సూచనలు ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 06, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లాలో అమలౌతున్న పలు సంక్షేమ, అభివద్ధి పనులతో పాటు నూతన జిల్లా స్థితి గతులపై జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్‌పి వి.రత్నలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాన్‌లు ప్రత్యేకంగా చర్చించారు. ఈ మేరకు అమరావతి రాష్ట్ర సచివాలయం 5వ భవనం నందు నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగిన ఈ తొలి కలెక్టర్ల సమావేశంలో పలు అంశాలపై ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రులు దిశానిర్దేశ్యం చేసినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేకంగా చర్చించనట్లు తెలుస్తున్నది.

## ఐఎస్‌ఒ గుర్తింపు కోసం

# జిల్లా కలెక్టరేట్ ముస్తాబు

*- అనంతపురం జిల్లా కలెక్టరేట్‌ను పరిశీలించిన ఐఎస్‌ఒ ప్రత్యేక బృందం సభ్యులు - డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి*



మాట్లాడుతున్న డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి



హైదరాబాద్ నుండి వచ్చిన బృందంతో డిఆర్‌ఒ

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ఐఎస్‌ఒ 9001:2015 సర్టిఫికెట్‌ను పొందేందుకు జిల్లా కలెక్టరేట్ ముస్తాబవుతోంది. ఈ మేరకు మంగళవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని హైదరాబాద్ నుండినప్రత్యేక బృందం సందర్శించింది. గ్లోబల్ మేనేజ్‌మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు చెందిన లీడ్ ఆడిటర్,కెఎస్ఎన్ ప్రసాద్, ఆడిటర్ రాజేష్, కో-ఆడిటర్ సింగయ్య బృందం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని సందర్శించింది. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఐఎస్‌ఒ ప్రమాణాలకు అనుగుణంగా ముస్తాబవుతోంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని సమూలంగా మార్పు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ ప్రభుత్వ కార్యాలయం ఆయినా ఐఎస్‌ఓ 9001:2015 సర్టిఫికెట్‌ను పొందాలంటే 39 రకాల ప్రమాణాలు అవసరం అవుతాయన్నారు. ఇందులో సమావేశ మందిరాల వద్ద కొటేషన్లు, పోస్టర్లు, గదులు, చాంబర్‌లు, క్యాబిన్ల కోసం గుర్తింపు బోర్డులు, హోదా బోర్డులు, ఆర్‌టిఐ చార్ట్, రికార్డ్ రూమ్ నిర్వహణ, ఫైల్ డిస్పోజల్ డాక్యుమెంటేషన్, కంప్యూటర్స్, నంబరింగ్, ఐడి కార్డులు, వ్యవస్థ పట్టిక, ఆఫీస్ ప్రొసీజర్‌ఫ్లో, కొనుగోలు రిజిస్టర్/రికార్డులు, విక్రేతల జాబితా, స్టాక్ రిజిస్టర్, తపాల రిజిస్టర్, మినిట్స్ రిజిస్టర్, సందర్శకుల నమోదు రిజిస్టర్, ఫిర్యాదుల రిజిస్టర్, రిసెప్షన్ టేబుల్, వర్క్‌టైమింగ్‌బోర్డు, లంచ్ టైమింగ్స్, ఫైర్ ఎస్‌ఒసి, బిల్డింగ్ ఫిట్నెస్, లేఅవుట్, బిల్డింగ్ రిపేర్‌ల కోసం ప్రొక్యూరమెంట్/కొనుగోలు విధానం, నాణ్యత ప్రమాణము, గోల్స్ /ఆబ్జెక్టివ్స్, కమిటీల ఏర్పాటు, ఫిర్యాదుల కమిటీ, ఫిర్యాదు, ఫీడ్‌బ్యాక్ బాక్స్‌లు, నోటీసు బోర్డులు, సురక్షిత నిష్క్రమణ పాయింట్లు, ప్రథమ చికిత్స పెట్టె, సైన్ బోర్డులు, ఫ్లోర్ ఐడెంటిఫికేషన్ బోర్డులు, అత్యవసర సంప్రదింపు నెంబర్ల జాబితా, శిక్షణల రిజిస్టర్, సిటిజన్ చార్ట్, మంచినీటి సౌకర్యం, సందర్శకులు వేచివుండే గది, దినపత్రికలు, వారపత్రికలు లాంటి అన్ని రకాల ప్రమాణాలు అవసరమవుతాయన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెజిస్టీరియల్ విభాగములో (లా అండ్ ఆర్డర్, గన్ లైసెన్స్, పేలుడు పదార్థాల లైసెన్స్‌లు), కో ఆర్డినేటషన్ విభాగములో ( భూ వివాదము, ఆర్‌ఒఆర్ ప్రోటోకాల్ ఆర్ఆర్ యాక్ట్, విపత్తుల నివారణ, ఎలక్షన్స్), తపాల విభాగము, పరిపాలన విభాగము, ల్యాండ్ విభాగము, ఎన్నికల విభాగము, రెవెన్యూ భవన్, గ్రీవెన్స్ విభాగము, ఏపి స్వాన్, కమాండ్ కంట్రోల్‌రూమ్, రికార్డు రూమ్, కెఆర్ఆర్‌పి విభాగాలను హైదరాబాద్ నుండి వచ్చిన ప్రత్యేక బృందం పరిశీలించారు. అయితే అవన్నీ ఐఎస్‌ఒ ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు చేర్పుల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఒ మారుతి, డిప్యూటి కలెక్టర్ ఆనంద్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సెక్షన్ సూపరింటెండెంట్‌లు, డిటిలు, సీనియర్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల తీర్చేందుకే ప్రజల వద్దకు హామీలను నెరవేరుస్తాం.. ఎమ్మెల్యే రాజు



మహిళ నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు



మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరు స్తానని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. మంగళవారం పట్టణం లోని ప్రజల సమస్యలు తీర్చేందుకు ప్రజల వద్దకు ఎమ్మెల్యే రాజు ఉదయం 6 గంటలకు నుండి అమరాపురం బస్టాండ్‌లో ఆటో డ్రైవర్ కార్మికులతో కలిసి టి కొట్టు కాడ చాయ్ తాగుతూ ఆటో డ్రైవర్ కార్మికుల సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం ద్విచక్ర వాహనంలో ఎమ్మెల్యే రాజు స్వయంగా డ్రైవ్ చేసు కుంటూ పలు వార్డుల్లో 7, 17, 5 దళిత కాలనీలను సందర్శించి కాలనీలో ఉన్న తాగునీరు, రోడ్డు, డ్రైనేజీలు, ఎస్‌టిఆర్ స్ప ృహలు, వృద్దులకు వితం తువులకు పెన్షన్లను సమస్యలు కాలనీ వాసులను అడిగి తెలుసు కుని త్వరలో మీ సమస్యలను తీరుస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ఐదవ వార్డు చీపులేటి వార్డులు వడ్ర పాళ్యం కాలనీలను సందర్శించారు. తాగునీటి సమస్యలను వెంటనే పరిష్క రించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, పలు వార్డుల్లో గత ఐదు సంవత్సరాలలో ఎమ్మెల్యే ఎప్పుడు మా దళిత కాలనీలలో సందర్శించిన పాపన పోలేదని మా సమ స్యలు అడిగి తెలుసు కున్న నాయకుడు కరువయ్యారని మా నియోజ కవర్గా నికి మంచి ఎమ్మెల్యే వచ్చారని మాకు మంచి జరుగుతుందని ఆశిస్తు న్నామ ని మహిళలు పేర్కొన్నారు. మంచి మనసున్న మహారాజు ఎమ్మెల్యే రాజన్న అంటూ మహిళలు రాజన్నతో కాసేపు ముఖాముఖి చర్యలు జరిపారు. ఎమ్మె ల్యే వెంట మున్సి పల్ కమిషనర్ రంగస్వామి, ఏఈ పట్టణ అధ్యక్షుడు మనో హర్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్ నరసింహారాజు, దళిత కాల నీ యు వత, మహిళలు, మున్సిపల్ అధికారులు, నాయకులు కార్య కర్త లు ఆయన వెంట పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోట్ల పర్యటిం చారు. ఉదయం 7 గంటలకే ఎమ్మెల్యే ప్రజల వద్దకు వెళ్లి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మహిళలు తీసుకొచ్చిన సమ స్యలపై ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే సంబంధిత మున్సి పల్, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం మెగా డిఎస్సీపై తొలి సంతకం చేసి నిరు ద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. వైసీపీ ప్రభు త్వంలో రూ. 1000 పెంచడానికి ఐదేళ్లు పట్టిందని చంద్రబాబు ముఖ్యమ ంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పింఛన్‌ను రూ.4వేలకు పెంచి పేదల కడుపు పేదల కు అండగాని లిచారన్నారు. సీఎం చంద్రబాబు నాయక త్వం లో రాష్ట్రప్రగతి వైపు నడుస్తుందని అన్నారు. డోన్‌లో ప్రజలకు మౌలిక సదు పాయాలు కల్పించేందుకు కృషిచేస్తానన్నారు. నియోజకవర్గంలో సాగు, తాగునీటి సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

# వైసిపి నాయకులకు పోలీసులు కొమ్ముకాయడం దురదృష్టకరం : ఎమ్మెల్యే కాలవ



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, ఆగస్టు 06 ప్రభాతవార్త:**

కొంతమంది పోలీసులు అధికారులు వైసిపి వాళ్ల వాసన వారిలో ఉన్నంతువల్ల వైసిపి నాయకులు కొమ్ముకాయడం దురదృష్టకరమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండల పరిధిలోని బిటిపి గ్రామంలో వైసిపి నాయకుడు గోవిందు దాడిలో గాయపడి రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింత మహిళ చంద్రకళను ఎమ్మెల్యే మంగళవారం పరామర్శించారు. అనంతరం దాడికి గల కారణాలను ఆయన బాధిత కుటుంబాలతో అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడిచినా ఇంకా పల్లెల్లో వైసిపి నాయకుల అహంకార దోరణి మారకపోవడం దురదృష్టకరమన్నారు. ఆదివారం సాయంకాలం గుమ్మఘట్ట మండలంలోని బిటిపి గ్రామంలో ఐటిడిపి ప్రతినిధి రవిచంద్ర ఇంటిపై వైసీపీ నాయకుడు గోవిందు ధాడి చేసి పచ్చి బాలింతను విఛక్షణా రమితంగా కళ్లతో తన్ని, రాళ్లతో ధాడి చేశాడని ఆందోళన వ్యక్తం చేశారు. బాలింతపైన వైసిపి నాయకుడు గోవిందు జరిపిన పైశాచిక ధాడి టిడిపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి దాడులకు ఆస్కారం ఉండకూడదన్నారు. కానీ కొంతమంది పోలీసులు అధికారులు ఇంకా వైసిపి వాసనలో ఉండటం వల్ల వైసిపి నాయకులకు ఒత్తిసు ఫలికే పరిస్థితి వస్తోందని, వైసిపి నాయకుడు టిడిపి బాధిత కుటుంబంపై ధాడి చేస్తే అక్కడ ఉన్న ఎస్సై రివ ర్స్ కేసును పెడ్డటం ఏమిటని, బాధితులపై కేసులు నమోదు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. క్షేత్రస్థా యిలో పనిచేసే ఒక్కరి ద్దరి పోలీసు అధికారుల వల్ల అవినీ తి వల్లో, అసమర్థవల్లో ప్రభు త్వానికి చెడ్డపేరు వస్తే దానిని మేము ఏమాత్రం సహించమని, ఆ పోలీసు ఎస్సైపై తగిన చర్యలు తీసుకో వాలని జిల్లా ఎస్పీకి డిమాండ్ చేశా మన్నారు. ఏకపక్షంగా వైసిపి నాయకులు దాడిచేస్తే వారిన కఠినంగా శిక్షించాల్సి న పోలీ సులు అధికారులు వారికి ఒత్తా సు ఫలుకుతూ బాధితు లపై కేసులు పెట్టడం చాలా సిగ్గుచే టన్నారు. కావున జిల్లా ఎస్పీ వెంటనే చర్యలు తీసుకోకపోతే హోంమంత్రి దృష్టికి తీసుకు పోయి సంబంధిత ఎస్సైపై చర్యలు తీసుకునే విధంగా చూస్తామని, ఉన్నతాధి.కారులు విచారణ జరిపి ఎవరైతే తప్పులు చేశారో చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, పట్టణాద ్యక్షుడు పసుపులేటి రాజు,పోరాళ్ల పురుషోత్తం, గ్యాస్ క్రిష్ణ, గుమ్మ ఘట్ట తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులతో ఆర్జేడీ సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న ఆర్జేడీ కె.శామ్యూల్



డీఈవో ఆఫీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్జేడీ

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

నగర శివారు పంగల్ రోడ్డులోని ఆర్డీటీ స్కూల్‌లోని హాల్‌లో మంగళ వారం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని డీవైఈవోలు, ఎంఈవో -1,-2లతో ఆర్జేడీ కె.శామ్యూల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ...ఇటీవల విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, కమీషనర్ విద్యాశాఖలోని అన్ని అంశాలపై క్షుణంగా సమీక్షించారన్నారు. పదేళ్ల అను భం ఉన్న ఆలోచనలతో సమీక్షించారన్నారు. ఎంఈవో-1లకు పని పెరగ డంతో ఎంఈవో-2 పోస్టు క్రియేట్ చేశారని, ఇద్దరి వేర్వేరుగా జాబ్‌చా ర్టులున్నాయన్నారు. పత్రికల్లో అడ్వర్స్ న్యూస్ వస్తే కమీషనర్ కలెక్టర్లతో మాట్లాడుతున్నారని, ఆడ్వర్స్ న్యూస్ రాకుండా, విలేఖర్లు న్యూస్ రాసేట ప్పుడు వివరణ అడుగుతారని, అలాంటప్పుడు వివరణ తప్పకుండా ఇవ్వాల న్నారు. అడ్వర్స్ న్యూస్ వస్తే విచారణ నివేదిక లేదా రిజాయిండర్ ఖచ్చితం గా పంపించాలన్నారు. ఈనెల 15వ తేదీ తర్వాత ప్రిన్సిపాల్ సెక్రెటరీ, కమీషన్ ఖచ్చితంగా జిల్లాలను తనిఖీలు చేస్తారన్నారు. అందువలన డీఈవో, డీవైఈవో, ఎంఈవోలు తన అధికారిక వివరాలను పూర్తిగా కలిగి ఉండాల న్నారు. ఫేషియల్ అటెండెన్స్ 52 శాతం మంది టీచర్లు మాత్రమే సమ యానికి వేస్తున్నారని, మిగిలిన 42 శాతం మంది టీచర్లు సమయానికి వేయడం లేదన్నారు. ప్రతి టీచర్ సమయానికి ఫేషియల్ అటెండెన్స్ వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ తమ పరిధిలోని అన్ని కేటగిరీలకు సంబం ధించి స్కూల్స్ వివరాలు సర్టిఫైడ్ చేసుకోవాలన్నారు. జాబ్‌చార్జ్ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. స్టూడెంట్ కిట్స్ సక్రమంగా అందజేయా లన్నా రు. ప్రతి రోజు లెసన్ ప్లాన్ మీద హెచ్‌ఎం సంతకం ఉండాలన్నారు. టీచర్లు, హెచ్‌ఎం సమన్వయంతో ముందుకెళ్ళాలన్నారు. త్వరలో జరిగే టీచర్ల సర్దుబాటు ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు.ఇందుకు డీవైఈ వో, ఎంఈవోలే బాధ్యత వహించాలన్నారు. ఈ విషయంలో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకూడదన్నారు. ఎస్‌ఎంసి ఎన్నికలు సమస్యలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని, ఆ ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎంఈవోలు సెలవులు పెట్టకూడదన్నారు. స్టేట్ అవార్డుల ప్రక్రియ జరుగుతుందని, ప్రతి డీవైఈవో తమ పరిధిలో 20 మంది బెస్ట్ టీచర్ల జాబితాను సిద్దంగా పెట్టుకోవాలన్నారు. ఈ సారి ప్రిన్సి పాల్ సెక్రెటరీ, కమీషన్ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షల చాలా పకడ్బ ందీగా నిర్వహించనున్నారని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు టెక్స్‌బుక్స్ ఎక్కడ కొనగోలు చేశారో వాటి వివరా లను అందజేయాలన్నారు. ప్రతి డీవై ఈవో పరిధిలో ఒక మండలంలో ఒక బెస్ట్ స్కూల్ కాంప్లెక్స్‌ను ఎంపిక చేయాలన్నారు. ఇక నుంచి సిబిఎస్ఈ స్కూల్స్‌లో ప్రవేశాలను పరీక్ష పెడుతున్నామన్నారు. అకడమిక్ క్యాలెండర్లు వచ్చిన వెంటనే ఆయా స్కూల్స్ కు అందజేయాలన్నారు. డ్రాబాక్స్‌లోని పిల్ల లు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారిని స్కూల్స్‌లో చేర్పించి వారి వివరాలను ఈనెల పదో తేదీ లోపు యూడైఎస్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఎంఈ వో-1,2లు సమన్వయంతో పనిచే యాలన్నారు. డీవైఈవోలు, ఎంఈవోలు తమ విజిట్ రిపోర్టును ఆన్‌లై న్‌లో పంపించాలన్నారు. అనం తరం డీఈవో కార్యాలయానికి వెళ్ళి అక్కడ సిబ్బందితో సమావేశం నిర్వహి ంచారు. కోర్టు కేసులు, శాఖపరమైన కేసులను త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. మొదట ఆర్జేడీకి డీఈవో వరలక్ష్మి, ఏపి గోవింద నాయక్, ఏడీలు క్రిష్ణయ్య, నాగ రాజు, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో నాగరా డీవై ఈవోలు రంగస్వామి, శ్రీనివాసరావు, శ్రీదేవి, ఏఎస్‌వో ఓబుళరెడ్డి, ఎంఈ వో-1,2 సంఘాల నాయకులు, పలు ఉపాధ్యాయ సంఘాల నా యకులు, ప్రైవేట్ స్కూల్స్ సంఘాల నాయకులు వేర్వేరుగా కలిసి పుష్ప గుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, సమగ్రశిక్ష ఉద్యోగులు, ఎంఈవో-1,2లు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో అనంత రూరల్ మండల తహాశీల్దార్ కార్యాలయం

- శాశ్వత భవనం లేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది
- తహాశీల్దార్ కార్యాలయానికి 39 ఐఎస్ఓ ప్రమాణాలు దేవుడెరుగు.
- శాశ్వత భవనం ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు



పెచ్చులు ఉడి పడుతున్న అనంత రూరల్ తహాశీల్దార్ కార్యాలయం పైకప్పు

**అనంతపురం రూరల్, ఆగస్టు06 ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండల తహాశీల్దార్ కార్యాలయ భవనం శిధిలావస్థకు చేరుకుని పెచ్చులు ఉడిపతుండంతో అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది ఎప్పుడు ఎవరి మీద పై నుంచి పెచ్చులు పడతాయోన్ని బిక్కు,బిక్కుమని పనులు చేస్తు తీవ్ర ఇబ్బందులు పడడం జరుగుతుందని కావున తహాశీల్దార్ కార్యాలయం అందరికి అందుబాటులో ఉండే విధంగా శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను,ఎమ్మెల్యే పరిటాల సునీతను,జిల్లా కలెక్టర్‌ను ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ఐఎస్ఓ సర్టిఫికేట్ తీసుకరావాలని కృషి చేయడం జరుగుతుందని కాని ఇక్కడ 39 ఐఎస్ఓ ప్రమాణాలు దేవుడెరుగు రూరల్ తహాశీల్దార్ కార్యాలయానికి మొదట శాశ్వత భవనం ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు. కార్యాలయంలో తహాశీల్దార్‌కు మాత్రమే ప్రత్యేక గది ఉంది తప్ప డిప్యూటీ తహాశీల్దార్‌కు గాని,ఆర్ఐకుగాని,రికార్డులు భద్రతపరచడానికి ప్రత్యేక గదులు లేక ఒకే గదిలో అటు సిబ్బంది,ఇటు కార్యాలయ సమాగ్రి ఉంచడంతో వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలు అదే విధంగా సిబ్బంది విధులు నిర్వహించడానికి ఇబ్బందులు కలుగుతున్నాయని, అప్పటీ ప్రభుత్వం పేరుకు మాత్రం అనంత తహాశీల్దార్ కార్యాలయానికి అర్బన్‌గాను,రూరల్‌గా విభజించారు తప్ప వాటికి శాశ్వత భవనాలు మాత్రం ఏర్పాటు చేయాకపోవడంతో ఉమ్మడి కార్యాలయానే రెండు కార్యాలయాలుగా ఒకేచోట ఉంచడంతో అక్కడకు వచ్చే ప్రజలు అర్బన్,రూరల్ గ్రామాల ప్రజలు ఏ అధికారి దగ్గరకు పోతే పనులు జరుగుతాయో తెలియని అయోమయంతో తహాశీల్దార్ కార్యాలయానికి రావడం జరుగుతుందని కావున ఇప్పటీకైనా ప్రభుత్వం, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తహాశీల్దార్ కార్యాలయానికి శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

## - తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రుపాలు తన బిడ్డకు తాపించాలి - తహశీల్దారు సాకే బ్రహ్మయ్య



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు సాకే బ్రహ్మయ్య



ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహారం అని తహశీల్దారు సాకే బ్రహ్మ య్య పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ ఉమా శంకరమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా తహశీల్దారు సాకే బ్రహ్మయ్య, ఎంపిడిఓ బివి రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ము ర్రుపాలు తన బిడ్డకు తాగించాలని, దీని వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటువ్యాధులు రాకుండా తోడ్పడుతాయన్నారు.

బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉం డటానికి అవకాశం ఉందన్నారు. బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పాడుతాయని తల్లిపాలకు మించిన శక్తి ఆహారం ఎందులోనూ ఉండదని తెలిపారు. పుట్టినది మొదలు ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని, ఆరు నెలల తర్వాత రెండు సంవ త్సరాల పాటు తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని దీని వల్ల బిడ్డ, తల్లి ఆరోగ్యం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఆగస్టు 1 నుంచి 7వ తేది వరకు క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి గ్రామంలోనూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు పోస్టర్లను విడుదల చేసి అంగన్ వాడీ కార్య కర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు దనలక్ష్మి, కౌశల్య, ఉమాదేవి, నాగమణి, హేమ లత, అన్న పూర్ణ, వాణిశ్రీ, జ్యోతి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త లు పాల్గొన్నారు.

## నులిపురుగల నివారణపై అవగాహన

### - తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త



మాట్లాడుతున్న డాక్టర్ శంకర్ నాయక్

తరిమెల పిహెచ్‌సి వైద్యాధి కారి డా.శంకర్‌నాయక్ ఆధ్వర్యం లో మంగళవారం తరిమెల ప్రాథమిక వైద్య కేంద్రంలో ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఆశా కార్యకర్త లు గ్రామాల్లో కుష్టు వ్యాధులను గుర్తించి వారికి చికిత్సలు అందిం చాలని అజెండాలోని అంశాలను వారు వివరించారు. ఈ నెల 20వ తేదిన నిర్వహి ంచే నుళిపురుగుల నివారణ కార్యక్రమం తల్లిపాల వారోత్సవాలు కార్యక్ర మాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత తల్లులకు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకత, మలేరియా, డయేరియా, డెంగ్యూ వ్యాధులకు తీసుకోవా ల్సిన నివారణ చర్యల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో సిహెచ్‌ఓ గంగాధర్, సిహెచ్‌ఎన్ విజయలక్ష్మి, సూపర్‌వైజర్ అశ్వర్థనా రాయణ, నాగమ్మ, హెల్త్ ప్రొవైడర్స్, ఎఎన్‌ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాధవ రాజుల స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న దండు దంపతులు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త



దండు శ్రీనివాసులు దంపతులను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో నూతన ంగా నిర్మించిన మాధవరాజుల స్వామి పున:నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు యువత రా ష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు దంపతులు హాజ రయ్యారు. ఈ సందర్భ ంగా దంపతులిద్దరికి వేద పండితులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, టిఎన్ ఎస్ఎఫ్ బండి పరుశురామ్, బిసి సెల్ బండి పరుశురామ్, బెస్త నారా యణస్వామి, దేరంగుల శంకరయ్య, నరేష్, రంగస్వామి, శీనానాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహానాయక్, ఎరిస్వామి, రాజగోపాల్, నరేంద్ర, చంద్ర, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఆరో గరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రబాతవార్త

2025-26 నవోదయ విద్యాలయ సమితి 6వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఇఓ బి.వరలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ విద్యాలయ సమితి వెబ్ సైట్‌లో యాక్సెస్ చేయడం ద్వారా ఆన్‌లైన్‌లో 6వ తరగతి దరఖాస్తులను సమర్పించవ చ్చున న్నారు. జెఎన్‌విఎస్‌టి-2024-25 కోసం రిజిస్ట్రేషన్ రెండు దరఖాస్తులను కలిగి ఉంటుందని, మొదట పేరు, మొబైల్ నెంబర్ నమోదు చేయాలి, ఆ తర్వాత విద్యార్థి సమాచారాన్ని అందించాలన్నారు. ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎస్ఎంఎస్ బట్వాడా చేయబడు తుందన్నారు. అర్హత గల అభ్యర్థులు 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు హెచ్‌ఎం/ప్రి న్సిపాల్ జారీ చేసిన స్టడీ సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ/ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3, 4వ తరగతి చిదివి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అనంతపురం జిల్లాలో నివిస్తూ ఉండాలన్నారు. 2013 మే 1 నుంచి 2015 జులై 31వ తేది మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. ప్రభు త్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓబిసి, దివ్యాం గులు/బా లికల కు ప్రవేశంలో రిజర్వేషన్లు అందించబడతాయన్నారు. సెప్టెంబర్ 16 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్‌లో సంప్రదిం చాలన్నారు.

## చిరుద్యోగుల బలవంతపు తొలగింపులు ఆపండి

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ ఇచన మరుక్షణం నుండే రాష్ట్ర వ్యాప్తంగా చిరుద్యోగులపై నిర్ధాక్షిణ్యమైన దాడులను ప్రారంభించింది. ఐకెపి, వివోఏ, మధ్యాహ్న భోజన పథకం, పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, స్టోర్డీలర్లపై సాగిస్తున్న దమనకాండను తక్షణం ఆపి, వారి ఉద్యోగులకు భద్రత కల్పించాలని వైఎస్ఆర్‌సిపి నేత కెవి.రమణ పేర్కొన్నారు. గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చిరు ఉద్యోగులు అడగకనే జీతాలు రెట్టింపు చేసి వారు గౌరవంగా జీవించే ఏర్పాటు చేసింద న్నారు. ఆ విషయాలను నేడు గుర్తుకు తెచ్చుకొని ఆవేదన చెందుతు న్నార న్నారు. ఉద్యోగాలను తొలగించడమే కాకుండా భౌతికమైన దాడులు మహిళా ఉద్యోగులపై అత్యాచారాలు, అవమానాలకు పూనుకోవడం సిగ్గుచేటు అన్నా రు. ఈ తతంగమంతాకూటమి పార్టీలైన టిడిపి, బిజెపి, జనసేన నాయ కులు, కార్యకర్తలు వారి స్తానాలలో వేలాది రూపాయలు వసూలు చేసుకుని తమ వారిని నియమించుకోవడానికే, వీరితోపాటు స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్ , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా భయంభయంగా బ్రతికే పరిస్థి తులు దాపురించాయన్నారు. కూటమి ప్రభుత్వం చిరు ఉద్యోగులపై పడి, వారి జీవితాలను సర్వనాశనం చేయడానికి పూనుకుందని, ఈ చర్యలను ప్రజా స్వామ్య వాదులందరూ ముక్తకంఠంతో ఖండించి, వీరికి బాసటగా నిలబడాలని, అందుకు వైఎస్ఆర్‌సిపి అండగా నిలబడుతుందన్నారు.

## తహశీల్దారును కలిసిన పలువురు తెలుగు తమ్ముళ్లు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మయ్యను మంగళవారం తెలుగుదేశం పార్టీ నేతలు పలువురు కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించారు. కలిసిన వారిలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, తరిమెల పెద్దిరెడ్డి, మాసుల్ చంద్రమోహన్, సుధీర్‌రెడ్డి, బిసి నాగేంద్ర, సి.వెంకటేష్, పెద్దనాగముని, కోయగూర పెద్దన్న, దండు విజయ్‌కుమార్, బండి వెంకట నారా యణ, కొండయ్య, కె.రా మాంజినేయులు, చెంద్రాయుడు, సంజీవి, ఎరిస్వామి వీరనారాయణ, ఎమ్మార్పిఎస్ నాయకులు చిన్న ఆంజి నేయులు, నిదనవాడ చిన్న రాయుడు, నారాయణ స్వామి, రవిశంకర్, చిన్న లింగన్న, వినోద్‌కుమార్, జడే జా, రాయ ణస్వామి తదిత రులు పాల్గొన్నారు.



తహశీల్దారుకు పూల బొకేను అందిస్తున్న తెలుగు తమ్ముళ్లు

## భూములకు పరిహారం చెల్లించాలంటూ కుడితినిలో రైతుల ఆందోళన

బళ్లారి, ఆగస్టు06, ప్రభాతవార్త; పరిశ్రమల స్థాపనకై స్వాధీన పరుచుకున్న తమ భూములకు సంబంధించి తగు పరిహారం కల్పించాలని, లేనిపక్షంలో భూములు తమకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కుడితినిలో వందలాది మంది రైతులు రాస్తారోకో బైఠాయించి ప్రతిఘటన చేపట్టారు. దీనికి ముందు వారు కుడితిని పట్టణం బంద్‌కు పిలుపునిచ్చి స్వచ్ఛందంగా దుకాణాలు, హోటళ్లు బంద్ చేయాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేయగా, దాదాపు కుడితినిలో తమ వ్యాపార లావాదేవీలను బంద్ చేసి రైతులకు స్థానికులు మద్దతు తెలిపారు.

కర్ణాటక రక్షణ వేదిక, కుడితిని భూ బాధితుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రతిఘటన చేపట్టిన రైతులు ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన కోసం బళ్లారి-హొస్పేట రహదారిలో వేలాది ఎకరాల తమ భూముల్ని నాటి ప్రభుత్వం తక్కువ ధరకు కొనుగోలు చేసి తమకు అన్యాయం చేసిందని, ఫ్యాక్టరీల స్థాపన జరిగితే తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్న ఆశతో తాము పరిశ్రమలకు భూములిచ్చామని చెప్పారు. అయితే 10 సంవత్సరాలు కావొస్తున్నా పరిశ్రమలు స్థాపించకపోగా, తమకు అన్యాయం జరిగిందని వారు వాపోయారు. ఈ నేపథ్యంలో తాము కుడితినిలో సంవత్సరకాలంగా సుధీర్ఘ ధర్నా ప్రదర్శన జరుపుతున్నట్లు, అయినా ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కుడితిని బంద్ పాటించినట్లు తెలిపిన వారు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు పరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



కుడితినిలో రాస్తారోకో బైఠాయించి ప్రతిఘటన చేస్తున్న రైతులు

రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో జరపడంతో బళ్లారి-హొస్పేట రాకపోకలు స్తంభించాయి. సుమారు రెండు గంటలపాటు రైతులు ప్రతిఘటన జరపడంతో పోలీసులు ట్రాఫి క్‌ను చక్కదిద్దేందుకు పడరాని పాట్లు పడాల్సి వచ్చింది. ఈ సందర్భంలో సీఐటీయూ, సీపీఐఎం ప్రాంత రైతుసం ఘం, కేపీఆర్ఎస్, జనవాది మహిళా సంఘం, వివిధ కన్నడపర సంఘ సంస్థలకు చెందిన వందలాది మంది పదాధికారులు రైతులకు మద్దతుగా నిలిచి ప్రతిఘటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఘటనా స్థలానికి చేరుకున్న తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

## బళ్లారి అండర్ బ్రిడ్జి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్

బళ్లారి, ఆగస్టు06, ప్రభాతవార్త; నగరంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం సమీపంలో ఉన్న రైలే ్వ అండర్ బ్రిడ్జి ప్రధాన రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని రైలే ్వశాఖకు ఆదేశించాలని సుగమ సంచారానికి, ప్రజలకు వీలు కల్పించాలని యువసేన సోషియల్ యాక్షన్ క్లబ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అదనపు జిల్లాధికారి మహ్మద్‌జుబేరాకు వినతి పత్రం అందజేసిన యువసేన సోషియల్ యాక్షన్ క్లబ్ అధ్యక్షుడు ఎం.ఈశ్వర్‌రెడ్డి తదితరులు బళ్లారి నగరాభివృద్ధి ప్రాధికారం(బుడా)చే రైలే ్వశా ఖకు 2022 నవంబర్ 17న డి.డి. ద్వారా సుమారు రూ.8,84,12,616 మొత్తాన్ని సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ సౌత్ వెస్టర్న్ రైలే ్వస్ హుబ్లీ వారికి నిధులను జమ చేశారని, డి.డి. అందజేసి ఇప్పటికీ సుమారు 21 నెలలు గడిచినా పనులు ప్రారంభించలేదని తెలిపారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా బుడా వారు రైలే ్వశాఖకు ఎస్టిమేషన్ ప్రకారం డబ్బును రైలే ్వశాఖకు చెల్లించారని, అయి తే రైల్వే శాఖ వారు టెండర్లు ఆహ్వానించినట్లు చెబుతు న్నా రని, 16 నెల లుగా బుడా అధికారులకు హుబ్లీ రైలే ్వశాఖ వారు ఇదే న వ్రా ధా న వి ు న న్రా కాలయాపన చేస్తు న్నారని, దీంతో అండర్ బ్రిడ్జిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు.

తక్షణమే రైలే ్వశాఖ అధికారులతో జిల్లాధికారి చర్చ జరిపి అండర్ బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో క్లబ్ పదాధికారులు ఎస్.క్రిష్ణ, జి.ఎం.బాషా, శ్రీనివాసరెడ్డి, ఉప్పార మల్లప్ప, ఎం.శ్రీనివాసరెడ్డి, ఎం.కె.జగన్నాథ్, పి.నారాయణ, కె.వెంకటేష్, కె.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



ఏడీసీ మహ్మద్‌జుబేరాకు వినతి పత్రం అందజేస్తున్న యువసేన సోషియల్ యాక్షన్ క్లబ్ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి

## గురువులకు బాత్రూం ఫోటోలు తీసే బాధ్యత నుంచి విముక్తి

### - విద్యాశాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు - ఎపి ఉపాధ్యాయ సంఘం




మాట్లాడుతున్న అపుస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఎంతో గౌరవ ప్రదంగా భావించే ఉపాధ్యాయులను ఎన్నో బోధనేతర పను లకు గత ప్రభుత్వంలో ఉప యోగించారు. బాత్రూమ్‌ల ఫోటోలు తీసి ప్రతి రోజు బాత్రూంలు పరిశు భ్రంగా ఉన్నావా లేదా అని ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి వచ్చేది. దీనిపై చాలా సార్లు గత ప్రభుత్వానికి మరి ఈ నాటికి కూటమి ప్రభుత్వానికి అనేక సార్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పక్షాన విన్నవించడం అందరికీ విధితమే. ఆ బాధల నుంచి విముక్తి క ల్పిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు నేటి నుంచి ఐఎంఎంఎస్ యాప్‌లో బాత్‌రూమ్ ఫోటోలు తీసే టైల్‌ని తొలగించారు. ఉపాధ్యాయులకు సముచిత గౌరవం ఇస్తూ వారి గౌరవానికి భంగం వాటిల్లకుండా వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్జెడికి శుభాకాంక్షల వెల్లువ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

అర్జెడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత శామ్యూల్ అనంతపురంకి విచ్చేసిన సందర్భంగా అపుస్మా అసోషియేషన్ సభ్యులు అందరూ కలిసి పుష్పగుచ్చాలు శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో కుసుమ పుల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఇక్బాల్ ట్రెజరర్ మరి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి స్టేట్ కన్వీనర్ నాగరజు, ఆది, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శశిభూషణ్, లక్ష్మన్, జలీల్, నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్మూర్తి, మధుసూధన్‌రెడ్డి, రఘునాథరావులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు




తహశీల్దార్ పుణ్యవతిని శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం, ఆగస్టు 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల తహశీల్దార్‌గా బాధ్య తలు చేపట్టిన పుణ్య వతికి మం గళవారం జిల్లా టిడిపి ఉపా ధ్యక్షులు పసుపుల హనుమ ంతురెడ్డి,టిడిపి బీసీ నాయకులు పొడరాళ్ళ రవీంద్ర పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్బంగ టీడీపి నాయకులు మాట్లడుతూ రాజకీయాలుకు సంబందం లేకు ండా అర్హతే ప్రామానికంగా అన్ని వర్గాల పేదప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాలు అందేటట్లు చూడాలని తహశీల్దార్ పుణ్యవతిని కోరారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మాజీ మండల కన్వీనర్ దండువారిపల్లి బండి ఆదినారాయణ, ఓబులపతి, పెద్దప్ప, నాగార్జున, జొన్నరామయ్య, చెన్నంపల్లి మల్లికార్జునరెడ్డి, కేకే అగ్రహారం సంజప్ప, గంగాధర్, శివారెడ్డి, రవీంద్ర,తలారి ఆది, బాబాఫకృద్దీన్ తోపాటు పలువురు టిడిపి నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

## తహశీల్దారును మర్యాద పూర్వకంగాకలిసిన విఆర్‌ఏలు



తహశీల్దార ుకు వినతిపత్రం అంద జేస్తున్న విఆర్‌ఏలు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

శింగనమల తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సాకే బ్ర హ్మయ్యను మంగళవారం మం డల పరిధిలో పని చేస్తున్న విఆర్‌ఏలు మర్యాద పూర్వ కంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## డేట్లు లేని చిక్కిలను పరిశీలించిన ఆర్జేడీ



డేట్లు లేని చిక్కిలను పరిశీలిస్తున్న ఆర్జేడీ కె.శామ్యూల్




బికెఎస్ హైస్కూల్లో డేట్లు లేని చిక్కిలు



డేట్లు లేని చిక్కిలను చూపుతున్న హెచ్‌ఎం సుమంగళి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న చిక్కిలలో చాలా వాటి కి ఎలాంటి డేట్లు లేనవి వార్త పరి శీలనలో వెలుగులోకి వచ్చింది. జిల్లా కేం ద్రంలోని రుద్రంపేట జెడ్పీ హెచ్ఎస్, బుక్కరాయ సముద్రంలోని జెడ్పీహె చ్ఎస్‌లో నిల్వ ఉన్న చిక్కిలలో చాలా వాటికి ఎలాంటి డేట్లు లేవని. అలాంటి చిక్కిలను వార్త విలేఖరి మంగళవారం జిల్లాకు వచ్చిన కడప ఆర్జేడీ కె.శా మ్యూల్, డీఈవో బి.వరలక్ష్మి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఇందుకు అధికా రులు స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమీషనర్



జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలిస్తున్న కమీషనర్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నగర పాలక సంస్థ కమీషనర్ పివివి ఎస్ మూర్తి మంగళవారం పరిశీ లించారు. ఇందులో భాగంగా అన్నా క్యాంటీన్ల పునఃప్రారం భోత్సవ పనులు, డ్రైనేజి కాలు వలను ఇంజనీరింగ్, హెల్త్ అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. అలాగే ఎన్‌టిఆర్ పార్కులో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించి త్వరితగతిన వినియోగంలోకి తీసుక రావడానికి చేయా ల్సిన పనులను తెలిపారు. ప్రతి రోజు సంబంధిత సిబ్బంది నిర్దిష్ట సమయ ంలో విధులకు హాజరైన పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ చేయాల న్నారు. డ్రైన్లు శుభ్రంగా వుంచాలని ఇంజనీరింగ్ అధికారులను, భవన నిర్మాణ వ్యర్థాలను, అనధికార ఫెక్సీలను ఎప్పటికప్పుడు తొలగించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను కమీషనర్ ఆదేశించారు.

## కుష్టు వ్యాధి ఏ దశలో నైనా నయమవుతుంది - డా.దేవసాగర్

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టి వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం గత 18 నుంచి ఈ నెల 10 వరకు జిల్లా వ్యాప్తంగా జరుతోందన్నారు. రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. ఇదే సందర్భంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఇ.బి.దేవి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.మాణిక్యరావు, ప్రభుత్వ ఆసు పత్రి సూపరింటెండెంట్ డా.వెంక టేశ్వ రరావును ప్రభుత్వ ఆసు పత్రి చర్మ వ్యాధుల విభాగం వైద్యులతో కుష్టు వ్యాధి నిర్మూ లన కార్యక్రమంపై సంబంధిత అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం డాక్టర్ దేవసాగర్, జెడిలు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్‌రెడ్డి, పిఎంఓ నాగన్న, హెచ్‌ఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I,Kummara Srinivasulu (old name), S/o Kummara Subbarayudu, H.No.1-62, Komali(V), Tadipatri (M), Ananthapur Dist, A.P. 515411 changing my name from Kummara Srinivasulu (old name) to Kummara Sreenivasulu (new name). Hence forth, I am being called as **KUMMARA SREENIVASULU** for all purposes.

## ప్రజలకు మెరుగైయిన వైద్యసేవలు అందించాలి ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, ఆగస్టు 6 ప్రబాతవార్త



సమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ సునీత

ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైయిన వైద్యసేవలు అం దించాలని ఎం పీపీ దాసరి సునీత అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాదికారి స్వాతి లక్ష్మి,డాక్టర్ తెహర్నిశ ఆధ్వ ర్యంలో ఆశా కార్యకర్తల సమా వేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఎంపీపీ ఆకస్మిక ంగా తనికి చేశారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబా టులో ఉండి మంచి సేవలు అందించా లి.ఆసుపత్రికి సంబందించి ఏ మైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకరా వాలన్నారు. ఆ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.అనంతరం వైద్యాది కారులు మాట్లడుతూ ఆశా కార్యకర్తలు 4 నెలల గర్బవతి నుండి కాన్పైయిన సంవ త్సరం వరకు కిల్ కర్రిపక్షన్‌కాల్స్ పైన వారికి అవగాహన కల్పి ంచాలి.ఈ నెలలో నిర్వహ ంచే జాతీయ నులిపురుగుల దినోత్సవం అందరూ పాల్గొని దిగ్విజ యంగా పూర్తిచేయాలన్నారు.అన్ని ప్రభుత్వ, ప్రవేటు, అంగన్వాడి పాఠశాల యందు చేతులు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి.ఆసుపత్రి ఆవరణం లో వైద్యసిబ్బంది ఆశాకార్యకర్తలు శ్రమదానం చేశారు.ఈ కార్యక్ర మంలో సామాజిక ఆరోగ్య అధికారి మోహ న్‌రావు, సిబ్బంది చెన్నమ్మ, రామలక్ష్మి మ్మ,పాతిమా, ఈశ్వరమ్మ, జానీ రాజ్, సునీ త,హెల్త్ అసిస్టెంట్లు ధనుంజ య్య,ఆనంద్, శివానంద, మమ బూబ్ భాష,సచివాలయం సిబ్బంది,ఆశాకార్య కర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## తల్లి పాలతో బిడ్డకు శ్రీరామ రక్ష - ఐసిడిఎస్ పిడి శ్రీదేవి,

అనంతపురం రూరల్, ఆగస్టు 06 ప్రభాతవార్త:



పిల్లల తల్లులతో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి,తదితరులు.

తల్లి ముర్రుపాలే బిడ్డకు శ్రీరామ రక్ష, తల్లిపాలు అమృతంతో సమానం, తల్లిపాలే బిడ్డకు మొదటీ వ్యాధి నిరోధక టీకా అని ఐసి డిఎస్ పిడి శ్రీదేవి, సిడిపిఓ ధనలక్ష్మి పేర్కొన్నారు.మంగళవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సిబ్బంది తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి పిడి శ్రీదేవి,సిడిపిఓ ధనలక్ష్మి హజరై తల్లి బిడ్డకు పాలు ఇవ్వడంపై అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తల్లులు బిడ్డ పుట్టీన మరుక్షణమే బిడ్డకు ముర్రుపాలు పట్టీంచడం వలన శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పోషకాలు అందుతా యన్నారు.తల్లి పాలను మించిన తొలి పోషకాహారం ప్రపంచంలో ఏదిలేదని తెలిపారు.ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలియ జేశారు. తల్లులు పిల్లలకు రెండేళ్ల పాటు అం దిం చాలన్నారు. తల్లిపాల విశిష్టతను విస్తృతంగా ప్రచా రం చేయాలన్నారు. అలాగే బాల్య వివాహలతో అనర్థాలు తలెత్తు తాయన్నారు. వీటీ నిర్మూలనకు అంద రూ కృషి చేయాలన్నారు. 18 సంవత్సరాల్లోపు బాలికల్లో రక్తహీనత ఎక్కు వగా ఉండడంతో వారికి వివాహాలు చేసినప్పుడు మృత్యు మరణాలు సంభ విస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భారతి,అంగన్‌వాడి కార్య కర్తలు సరళ,హస్సెన, అపర్ణ, సునంద,సుభాషిణీ, రామలక్ష్మి, శారద,శ్రీకళ, సునిత, కౌసల్యా,నాగలక్ష్మి,షమీమ్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హంపీ విరూపాక్షేశ్వరుడికి శ్రావణమాసం విశేష పూజ

బళ్లారి, ఆగస్టు06, ప్రభా తవార్త;



హంపీలోని శ్రీ విరూపాక్షస్వామికి భక్తిశ్రద్ధలతో శ్రావణమాసం విశేష పూజ చేస్తున్న హంపీ విద్యారణ్య భారతీస్వామిజీ

శ్రావణమాసం సంద ర్భంగా దక్షిణకాశీగా పిలవబడే హంపీలోని శ్రీ విరూపా క్షేశ్వరస్వామికి శ్రావణమాసం విశేష పూజలు చేశారు. హంపీ విద్యారణ్య భారతీస్వామీజీ విరూపాక్షేశ్వ రస్వామికి మొదటి శ్రావణ సోమవారంనాడు విశేష పూజలు చేశారు. అసంఖ్యాకంగా భక్తులు హంపీకి చేరుకొని దేవుడికి విశేష పూజలు చేశారు. పంపాంభికాదేవి, యంత్రోద్ధారక ఆంజనేయస్వామి, చక్రతీర్థ కోదండ రామస్వామి, ఉద్దాన వీరభద్ర స్వామి, మాల్యవంత రఘునాథ స్వామి దేవస్థానాల్లో భక్తులు విశేష పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలో నిలబడి వేచి ఉండడం కనిపించింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నసంతర్పణ జరిగింది.

04ATP06_04ATP06.qxd 06-08-2024 PM 10:39 Page 1



# సమస్యల పట్ల విస్తృతంగా పర్యటించి, పరిష్కారం కోసం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాజు



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మున్సిపల్ శాఖ అధికారులతో ల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు నియోజకవర్గ అభివృద్ధికై సమస్యలు తెలుసుకునేందుకు విస్తృతంగా పర్యటించారు. ప్రాథమిక పాఠశాలలో చివరగా మిగిలి ఉన్న పనులను సుజాత అనే ఉపాధ్యాయురాలు తన సొంత నిధులు వెచ్చించడం పట్ల ఆమెను అభినందించారు. జూనియర్ కళాశాలలోని క్రీడా మైదానంలో ఉన్న ఇండోర్ స్టేడియంను ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమీక్షించారు. భరత గతిన పూర్తి చేసి త్వరలోనే మంత్రుల ద్వారా ప్రారంభిస్తామని వారు తెలిపారు. అనంతరం ఆర్.అండ్ బి భవనంలో బిసి, ఎస్సీ వెల్ఫేర్, విద్యుత్, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా బైపాస్ కెనాల్ ద్వారా హంద్రీనీవా కాలువతో కృష్ణా జలాలు మడకశిరకు చేరకే విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు చూపిన మ్యాప్‌ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయానికి సిఎం, డిప్యూటి సిఎంల చిత్రపటాల అందజేత

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ తహశీల్దార్ కార్యాలయానికి మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ఆధ్వర్యంలో అందచేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం, డిప్యూటి సిఎంల చిత్రపటాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం జిఒ జారీ చేయడంతో జనసేన నాయకులు స్పందించి ఈ చిత్రపటాలను తహశీల్దార్ కార్యాలయానికి అందచేసినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు నూతన తహశీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సిటి జనరల్ సెక్రటరీ, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ రొల్ల భాస్కర్, హుస్సేన్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు మాధవ, జెమిని ఇషాక్, కిరణ్, రంగా, జయకృష్ణ, దరాజ్‌బాష, తదితరులు పాల్గొన్నారు.



సిఎం, డిప్యూటి సిఎం చిత్రపటాలను అందచేస్తున్న దృశ్యం

# గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

అమరాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండలంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం రాత్రి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పే స్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా విద్యాబోధన చేయడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మోనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ పద్మావతిని ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎలాంటి అవసరం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సచించారు. అదేవిధంగా గురుకుల బాలికల పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎమ్మెల్యే విద్యార్థులకు భోజనం వడ్డించ దంతో పాటు వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి పాఠశాలకు వద్దకు వచ్చారన్న సమాచారం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకుల మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహ మూర్తి, గౌడనకుంట జయరామప్ప, మారుతిప్రసాద్, దాదాపీర్, రఘు, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, శివకుమార్‌యాదవ్, కెఎన్‌పల్లి సురేష్, బంగారుపాళ్యం తిప్పేస్వామి, నాగరాజు, తదితరులు పెద్దఎత్తున అక్కడికి తరలివచ్చారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి

# వైసీపీని ప్రజలు చీత్కరించినా బుద్ధి మారని ఒక్క ఛాన్స్ పార్టీ నేతలు
## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి పార్టీని ఓటుతో చీ కొట్టిన, ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంపై దుష్ప్రచారాలు మానాలని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 2024 కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి ఒక్క హామీని అమలు పరిచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి నేతలు కృషి చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నేతలు సోషల్ మీడియాలో అవాస్తవ వార్తలు రాయటం సరికాదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రమాణ స్వీకారం రోజునే పెన్షన్ల పెంపుపై, అన్నా క్యాంటీన్‌లపై మెగా డిఎస్సీపై అలాగే ల్యాండ్ టైటిల్ విధానాన్ని రద్దు చేసే సంతకాలు మీకు క నపడలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ నెల 15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవం రోజున హామీల పథకాలైన అన్న క్యాంటీన్, ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన వేళ, వైసీపీ పార్టీ నేతలు మనుగడ కష్టమని భావించి కూటమి ప్రభుత్వంపై చేస్తున్న అవాస్తవ వార్తలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదనే విషయం గ్రహించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించండి
## - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 06, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో నెలకొన్న వివిధ ప్రజా సమస్యలను ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ముఖ్యంగా మీకోసంకు వచ్చే అర్జీలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

తహశీల్దార్లు, విఆర్‌ఓలు గ్రీవెన్స్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్య లన్నింటినీ పరిష్కరించే దిశగా చూడాలని, ఫిర్యాదులను ఆయా విభాగం వారు వెంటనే అప్‌లోడ్ చేసి మానిటరింగ్ చేయాలన్నారు. రెవెన్యూ శాఖలో వివిధ విభాగాల సిబ్బంది ఇందుకు సంపూర్ణ సహకారం అందించాల న్నారు. ధర్మవరంరెవెన్యూ డివిజన్‌కు సంబంధించి సికెపల్లి, రామగిరి, ధర్మవరంలలో మొత్తం 5 పెండింగ్‌లో ఉన్నాయని, కదిరి రెవెన్యూ డివిజన్ లో 2, పుట్టపర్తిలో 56 బిసి సంక్షేమ శాఖ 1 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆయా అధికారులు ప్రజా సమస్యల పట్ల మానవ దృక్పథంతో ఆలోచించి పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు వాస్తవాన్ని మీ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు సంబంధిత సమస్యలను పరిష్కరించాలని ఒక వేళ తిరస్కరించినట్లు అయితే ఏ కారణంగా తిరస్కరించారో, ఏ రూల్ ప్రకారం తిరస్కరించారో నివేదిక స్పష్టంగా ఉండాలని హెచ్చరించారు. దినపత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై ఎప్పటి కప్పుడు సంబంధించి హెచ్‌ఓడిలురి జాండర్లు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# .ప్రభుత్వ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించి అనంతపురంలో వేలాదిగా కదలిన విద్యార్థులు
## - ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి - పాతబడిన హాస్టల్ భవనాలను నూతన భవనాలను నిర్మించాలి - వేలాది మంది విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహాధర్నా

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

జుపభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఆందోళనలో భాగంగా అనంతపురం నగరంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా వేలాది మంది విద్యార్థులతో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుళ్లాయిస్వామి జిల్లా అధ్యక్షులు రమణయ్య, జిల్లా కోశాధికారి హనుమంతు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్‌లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీసం విద్యా ర్థులకు మరుగుదొడ్లుకానీ స్నానపు గదులుకానీ లేనటువంటి పరిస్థితి జిల్లాలో నెలకొంది అన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 100కు పైగా ప్రభుత్వ హాస్టల్స్ ఉంటే దాదాపు 70 శాతం హాస్టల్స్‌లో పాతబడిన కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు ఉన్నాయని తెలి పారు. తక్షణమే విద్యా ర్థుల ప్రాణాలు దృష్టిలో పెట్టుకుని హాస్టల్ విద్యార్థులకు నూతన భవనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్ర భుత్వాన్ని కోరారు. ఈ కా ర్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్య క్షులు నరసింహయాదవ్, వంశీ, జిల్లా సహాయ కార్యద ర్శిలు వెంకట్ నాయక్ ఆంజినేయులు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మంజునాథ్ ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ చందు, నవీన్, హారుస్, నవీస్, సిద్ధు నగర నాయకులు సమీర్ ఆనంద్ హర్ష నాని పవ న్, తారక్ రారాజు జిల్లాలోని ఎనిమిది నియోజ కవర్గాల నుంచి ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



దర్నా చేస్తున్న నాయకులు, విద్యార్థులు

# అన్నా క్యాంటీన్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్




అన్నా క్యాంటీన్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

ధర్మవరం రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15వ తేదిన అన్నా క్యాంటీన్లు ప్రారంభం కానున్న దృష్ట్యా శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన గల అన్న క్యాంటీ న్లను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంత రం పేద ప్రజలకు ఆహారాన్ని పంపిణీ చేసే పలు కౌంటర్లను వారు పరిశీలి ంచి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్లను త్వరగా దగ్గరుండి ఏర్పాటు పూర్తి చేసిన టిడిపి పట్టణ అధ్యక్షుడు జేసి అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్‌కు మార్, టిడిపి నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, మాధవరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేతల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్యకుమార్‌యాదవ్



మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, ఆగస్టు 6 ప్రభాతవార్త

జాతీయ చేనేతల దినోత్స వం సందర్భ ంగా నేడు (బు ధవారం) ధర్మవరం చేనేతల కు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకు మార్ యాదవ్ శుభాకాంక్షలు తెలియ జేశ్యారు. బుధవారం ధర్మవరం కదిరి గేటు వద్ద ఉన్న నేతన్న విగ్రహం వద్ద నిర్వహి స్తున్న చేనేత దినోత్సవ కార్యక్రమా నికి ధర్మవరం నియోజకవర్గం లోని చేనేత కార్మి కులు కూటమి పార్టీ వర్గాలు అందరూ పాల్గొ నాలని పిలుపునిచ్చారు. మంత్రి సత్యకుమా ్‌యాద వ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండగా క్యాబినెట్ సమావే శాల కారణంగా హాజరు కాలేకపో యారని ఆయన ట్విట్టర్ వేదికగా ధర్మవరం నియోజక వర్గప్ర జలకు తెలియజేశారు. దర్మవరం చేనేత రంగానికి సంబంధించిన ప్రతి ఒక్కరూ నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమానికి అందరూ హాజరు కావాలనికోరారు. ధర్మవరం కుటుంబ సభ్యుల మధ్య ఇలాంటి గొప్ప కార్య క్రమంలో పాల్గొనాల్సి ఉండగా తాను పాల్గొనలేక పోవడం చాలా వెలితిగా ఉందని తెలిపారు.

# ఎంఈఓ-2ల సమస్యలు పరిష్కరించాలి - కడప ఆర్జెడికి వినతి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 63 మంది ఎంఈఓ-2లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ-2 సంఘం ఉపాధ్యక్షులు గురు ప్రసాద్, రాష్ట్ర సలహాదారులు రామచంద్రల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకు వచ్చిన కడప ఆర్జెడి కె.శామ్యూల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. 2005 నుంచి ఉమ్మడి సర్వీసు రూల్స్ లేకపోవడం వలన 95 శాతం విద్యా వ్యవస్థలో పని చేస్తున్న జిల్లా పరిషత్ మేనేజ్‌మె ంట్‌కు చెందిన తమకు ఎలాంటి ప్రమోషన్లు లేకుండా రిటైర్డ్ కావాల్సిన పరిస్థితులను ఎదుర్కొంటు న్నామన్నారు. గత సంవత్సరం జూన్ మాసంలో మమ్మల్ని గత ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు, జాబ్ చార్టు లేనటువంటి ఎంఈఓ-2లుగా మమ్మల్ని రాష్ట్ర వ్యాప్తంగా కన్వర్షన్ చేయడం జరిగిందన్నారు. ఎంఈఓ -2లుగా అకడమిక్ విషయాలు చూడటానికి తాము ఎంతో ఆశతో ఈ కన వ్ర్షన్‌కి రావడం జరిగిందన్నారు. గత సంవత్సర కాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎంఈఓ-2 పేరును ఎంఈఓ అకాడమిక్‌గా మార్చాల న్నారు. ఎంఈఓ-2 జాబ్‌చార్ట్‌ను సవరించాల న్నారు. తమ సర్వీస్, ఇతర విషయాలను జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలోకి తీసుకురావాలన్నారు. జిల్లా పరిషత్ మండల విద్యాశాఖ అధికారులకు అందని ద్రాక్షలా ఉన్నటు వంటి ఉప విద్యాశాఖ అధికారి పోస్టును ప్రమోషన్ లేదా ఎఫ్ఏసి రూపంలో ఇప్పించాలన్నారు.

ఖాళీగా ఉన్నటువంటి ఎంఈ ఓ-1 పోస్టులో ఇతర మండలాలకు చెందిన వారిని కాకుండా, అదే మండలానికి చెందిన ఎంఈఓ -2కు ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగించాలన్నారు. చాలా మండలాల్లో ఎంఈఓ -2లు గదుల కేటాయింపు, ఫర్నీచర్ కేటాయింపు విషయంలో వివక్షతను ఎదుర్కొంటున్నామన్నారు. కాబట్టి ఎంఈఓ-2లకు సరైన గది, ఫర్నీచర్ సౌకర్యాలను వెంటనే కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. స్టూడెంట్ కిట్ రవాణా అలవెన్స్ అమౌంట్ ఎంఈఓ-2ల అకౌంట్లకు వేయాలని వినతిపత్రం ఇచ్చినప్పటికీ అనంతపురం జిల్లాలో ఎం ఈఓ-1 అకౌంట్‌లకే వేయ డం జరిగిందన్నారు. కాబట్టి స్టూడె ంట్ కిట్ రవాణా అదనపు ఖర్చులు, ఇంటర్మీడియెట్ స్టూ డెంట్ కిట్‌రవాణా ట అమౌ ంట్లు ఎంఈఓ-2 అకౌంట్‌లోకి మాత్రమే వేసేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సూఉక్కులు గ్రాంట్లు, ఎమ్మార్సి గ్రాంట్ రిలీజ్ చేయాలన్నారు. ఎంఆర్‌సి గ్రాం ట్ అకౌంట్ హోల్డర్‌గా ఎంఈ ఓ-1తోపాటు ఎంఈఓ-2 కూడా ఉండేలా ఉత్తర్వులు జారీ చేయాల న్నారు. కొన్ని మండలలాల్లో ఎమ్మార్సి సిబ్బంది, సిఆర్‌ఎంటిలతో కూడా ఎంఈఓ -2లు సమస్యలను ఎదుర్కొంటు న్నారన్నా రు. స్కూలు విజిట్లు, ఇన్స్పె క్షన్లు, టీచర్ అటెండెన్స్, ఇతర సర్వీ స్ మ్యాటర్‌ను చూడటం మొద లగు అన్ని విషయాల్లో ఎంఈఓ-1, ఎంఈఓ -2లకు సమా న హోదా అధికా రులు కల్పించాలన్నారు. ఎస్ఈఎమ్ఎస్ రెమ్యూ నరేషన్ అన్ని జిల్లాల్లో నూ ఎంఈఓ -2 అకౌంట్లకు చెల్లించడం జరిగిందని, కానీ రిప్రజెంటేషన్ ఇచ్చిన ప్పటికీ కూడా ఇంత వరకు ఎస్ఈఎమ్ఎస్ రెమ్యూనరేషన్ చెల్లింపుపై ఎటువ ంటి చర్యలు తీసుకోలేకపోవడం వలన ఫండ్స్ రిటర్న్ కాబడి రెమ్యునరేషన్ చెల్లించబడలేదన్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో చేరిన పిల్లల ఉజ్వల భవిష్య త్తుకు తాము ప్రభుత్వంతో మమేకమై పనిచేస్తామన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అనంత పురం జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, జనరల్ సెక్రెటరీ నారప్పరెడ్డి, గౌరవా ధ్యక్షులు లింగానాయక్, ట్రెజరర్ తిప్పేస్వామి, ఎంఈఓ-2లు పాల్గొన్నారు.




కడప ఆర్జెడికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని రుద్రంపేట గ్రామ పంచాయతీలోని పంతులమ్మకాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్స వాలను అంగన్‌వాడి సూపర్‌వైజర్ ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ తల్లిపాల వారోత్స వాల్లో పిల్లల తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలను సూపర్‌వైజర్ వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పని సర్దుబాటు జిల్లా స్థాయిలో చేపట్టాలి
## - ఎస్‌టియు నేతలు




వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

గౌరవ ఆర్‌జెడి శామ్యూల్‌ని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజి నే యులు కలిసి ప్రస్తుతం చేపడు తున్న పని సర్దుబాటును జిల్లా స్థాయిలో చేపట్టాలని, అలాగే ఉమ్మడి జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇంగ్లీష్ పదోన్నతులు తక్ష ణమే చేపట్టాలని జిల్లాలోని అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయులు సమస్య లను పరిష్కరించాలని శుభాకాంక్షలు తెలియజేసి వినతిపత్రం అందించారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్
## - జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ ఆదేశాలతో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు, నూతన చట్టాలపై అవగా హన సదస్సు చేపట్టారు. జాతీయ/రాష్ట్రీయ/జిల్లా రహదారులు, జిల్లా కేంద్ర ం, మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాల్లో వాహనాల తనిఖీలు నిర్వహిం చారు. రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకు న్నారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, నాటు సారా తదితరాలు అక్రమ రవాణా జరగకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.





వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు